అమృత్ తెలంగాణ తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 197. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ బుధవారం.23.04.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## సౌదీ అరేబియాలో ప్రధాని మోడీ పర్యటన

జెడ్డా :అమృత్ తెలంగాణ: సౌదీ యువరాజు బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు ప్రధాని నరేంద్ర మోడీ సౌదీ అరేబియాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం మంగళవారం జెడ్డా చేరుకున్నారు. మోడీ ప్రయాణిస్తున్న విమానం సౌదీ గగనతలంలోకి ప్రవేశించగానే సౌదీ యుద్ధ విమానాలు ఎస్కార్టుగా వస్తూ మోడీకి స్వాగతం పలికాయి. గత 40 ఏళ్ళలో జెడ్డా నగరంలో పర్యటించిన తొలి భారత ప్రధాని మోడీనే. కాగా సౌదీలో పర్యటించడం మూడోసారి. ఈ పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య ఆరు అవగాహనా ఒప్పందాలపై సంతకాలు చేస్తారని భావిస్తున్నారు. జెడ్డాకు బయలుదేరడానికి ముందుగా ప్రధాని మోడీ మాట్లాడుతూ, రక్షణ, వాణిజ్య, పెట్టుబడులు, ఇంధన రంగాలతో సహా ఇరు దేశాల మధ్య గణనీయమైన భాగస్వామ్యం వుండాలని భావిస్తున్నట్లు చెప్పారు. ప్రాంతీయ శాంతి సుస్థిరతలు, భద్రత, సంక్షేమాన్ని పెంపొందించేందుకు ఇరు పక్షాలు కట్టుబడి వున్నాయని చెప్పారు.

## అలా ఉంటేనే ఇందిరమ్మ బిల్లు!

హైదరాబాద్, ఏప్రిల్ 22.అమృత్ తెలంగాణ: ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం పిడుగులాంటి వార్త చెప్పింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం ఉంటేనే బిల్లులు చెల్లిస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు ఇందిరమ్మ ఇండ్ల ను 400 చదరపు అడుగులకు తగ్గకుండా, 600 చదరపు అడుగులు మించకుండా నిర్మాణం జరిగితే బిల్లులు విడుదల చేయాలని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీచేశారు. నిర్మాణ దశలో ఉన్న లబ్ధిదారులకు ప్రతి సోమవారం బిల్లులను వారి ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. ఈ మేరకు మంగళవారం సచివాలయంలో భూభారతి, ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు 600 చ.అడుగులలకు మించకుండా ఉంటేనే డబ్బులు విడుదల చేయాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వేగవంతం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారిని నియమించి, అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని చెప్పారు.

# కర్రెగుట్టల్లో కూంబింగ్!

హైదరాబాద్/ములుగు, ఏప్రిల్ 22 అమృత్ తెలంగాణ: ములుగు జిల్లాలో హైటెన్షన్ వాతావరణం నెలకొన్నది. వెంకటాపురం (నూగూరు) మండల పరిధిలో మావోయిస్టులకు కంచుకోటగా ఉన్న కర్రెగుట్టల ప్రాంతాన్ని మంగళవారం తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన సుమారు రెండు వేల మంది పోలీసులు, భద్రతా బలగాలు చుట్టుముట్టినట్టు సమాచారం. కర్రెగుట్టలపై బాంబులు అమర్చామని, ఆదివాసీలు రావొద్దని మావోయిస్టులు ఇటీవల లేఖ విడుదల చేసిన నేపథ్యంలో.. 'బచావో కర్రెగుట్టలు' పేరు తో మావోయిస్టుల కోసం కూంబింగ్ ఆపరేషన్ చేపట్టినట్టు తెలుస్తున్నది. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో భారీగా ఎన్‌కౌంటర్లు జరుగుతున్న నేపథ్యంలో మావోయిస్టులంతా తలదాచుకునేందుకు కర్రెగుట్టల్లోకి వచ్చారన్న సమాచారం అందుకున్న పోలీసులు.. సీఆర్పీఎఫ్, కోబ్రా దళాలతో వారి కోసం అణువణువు జల్లెడ పడుతున్నట్టు తెలుస్తున్నది. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ముఖ్యంగా వాజేడు, వెంకటాపురం (నూగూరు), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల వైపుగా ఉన్న కర్రెగుట్టల సమీపంలోని గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

ఆపరేషన్ హిడ్మా?

పోలీసు బలగాలకు కొరకరాని కొయ్యగా మారిన మోస్ట్‌వాంటెడ్ మావోయిస్టు అగ్రనేత హిడ్మా దళం కర్రెగుట్టల్లో ఉన్నట్టు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందినట్టు తెలుస్తున్నది. పోలీసుల హిట్‌లిస్టులో మొదటి వరుసలో ఉన్న హిడ్మాను లక్ష్యంగా చేసుకొని ఇంత పెద్ద ఎత్తున కూంబింగ్ చర్యకు దిగినట్టు సమాచారం.

ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు మృతి?

మంగళవారం ఉదయం ఊసూర్ బ్లాక్‌లోని కర్రెగుట్ట సమీపంలో పోలీస్ బలగాలకు, మావోయిస్టులకు మధ్య కాల్పులు జరిగినట్టు తెలుస్తున్నది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఒక మావోయిస్టు మృతి చెందినట్టు సమాచారం.

కాల్పులు ఆపండి : ప్రొఫెసర్ హరగోపాల్

కర్రెగుట్టల్లో పోలీస్ బలగాలు భారీగా మోహరించడంతోపాటు భద్రతా బలగాల వైపు నుంచి కాల్పులు జరుగుతున్నాయని, ఈ కాల్పులను వెంటనే ఆపాలని పౌరహక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్ ఒక వీడియోను విడుదల చేశారు. ఒకవైపు శాంతి చర్చల ప్రతిపాదన తెస్తూనే ఇటువంటి హత్యాకాండకు ప్రభుత్వాలు తెగబడటం



దుర్మార్గమని పేర్కొన్నారు.

మావోయిస్టుల గాలింపు చర్యలు నిలిపివేయాలి: చాడ వెంకటరెడ్డి

మావోయిస్టులపై బూటకపు ఎన్‌కౌంటర్లను నిలిపివేయాలని, సత్వరమే కేంద్రం వారితో శాంతి చర్చలు జరపాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని ములుగు, కర్రెగుట్ట ప్రాంతంలో సీఆర్పీఎఫ్ బలగాలు మోహరింపును నిలిపివేయాలని కోరారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని వెంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం సంయమనం పాటించాలి : చంటి క్రాంతికిరణ్

మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించిన నేపథ్యంలో ప్రభుత్వం సంయమనం పాటించాలని బీఆర్ఎస్ నేత, అంథోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ పేర్కొన్నారు. ములుగు జిల్లా కర్రెగుట్టల ప్రాంతాన్ని వేలాది సాయుధ బలగాలు చుట్టుముట్టాయని, అకడ పదులసంఖ్యలో మావోయిస్టులు ఉన్నట్టు వార్తలు వస్తున్నాయని తెలిపారు. ఈ పరిణామాలు శాంతి చర్చల ప్రక్రియకు భంగం కలిగించేవిగా ఉన్నాయని అన్నారు. కాల్పులు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

# రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేయాలి : కేటీఆర్

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్ర ముఖ్యమంత్రిగా, హోం మినిస్టర్‌గా, కొడంగల్ ఎమ్మెల్యేగా లగచర్లలో పోలీసులు చేసిన దౌర్జన్యానికి బాధ్యత తీసుకొని.. సిగ్గు ఉంటే ముక్కు నేలకి రాసి రేవంత్ రెడ్డి రాజీనామా రాయాలి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. లగచర్ల ఘటనపై ఎన్‌హెచ్ఆర్సీ సంచలన విషయాలు బయటపెట్టారు. లగచర్ల రైతులను కొట్టి, శారీరకంగా హింసించారని జాతీయ మానవ హక్కుల కమిషన్ దర్యాప్తు బృందం నిర్ధారించిన సంగతి తెలిసిందే ఇవాళ నందినగర్‌లో కేటీఆర్ నివాసంలో ఆయనను లగచర్ల బాధితులు కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. లగచర్లలో ఎక్స్‌ట్రాలు చేసి ప్రజలను చిత్ర హింసలు పెట్టి, ఆడపిల్లల మీద అఘాయిత్యాలకు పాల్పడ్డ పోలీస్ అధికారులను డిస్మిస్ చేయాలని నేను రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను అని తెలిపారు.



భూసేకరణ కూడా చట్ట విరుద్ధంగా జరిగిందని ఎన్‌హెచ్ఆర్సీ చెప్పింది. దొంగచాటుగా భూసేకరణ చేయడం ఆపకపోతే కంటెంప్ట్ ఆఫ్ కోర్ట్ అవుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. లగచర్ల రైతులను పోలీసులు చిత్రహింసలు పెట్టి, దారుణంగా కొట్టారని ఎన్‌హెచ్ఆర్సీ రిపోర్ట్‌లో చెప్పారు. సొంత నియోజకవర్గ రైతులను దారుణంగా కొట్టించిన రేవంత్ రెడ్డికి సిగ్గు, ఇజ్జత్ ఉంటే ఈపాటికి రాజీనామా చేయాలి. కానీ రేవంత్ రెడ్డికి ఇజ్జత్ లేదు. పోలీసులు తమపై లైంగిక దాడి చేశారని లగచర్ల మహిళలు ఎన్‌హెచ్ఆర్సీ బృందానికి తెలిపారు. రాత్రిపూట గ్రామంపై పోలీసులు దాడి చేసి మహిళల తొడలపై దారుణంగా కొట్టి, కొట్టినట్టు జడ్జి ముందు చెప్తే ఇంకా దారుణంగా కొడతామని బెదిరించారని గిరిజన మహిళలు ఎన్‌హెచ్ఆర్సీ వాళ్లకు చెప్పారని కేటీఆర్ తెలిపారు.

# సివిల్స్‌లో సత్తా చాటిన మహిళలు

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: అఖిల భారత సర్వీసుల్లో నియామకాల కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్‌సి) నిర్వహించిన సివిల్స్ - 2024 తుది ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో అఖిల భారత స్థాయిలో మహిళా అభ్యర్థులు సత్తా చాటారు. ప్రథమ, ద్వితీయ ర్యాంకులతో పాటు టాప్ 5 ర్యాంకుల్లో ముగ్గురు, టాప్ 25 ర్యాంకుల్లో 11 మంది మహిళలే జయకేతనం ఎగురవేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన పలువురు విద్యార్థులు కూడా అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. గతేడాది జూన్ 16న జరిగిన సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షకు దేశ వ్యాప్తంగా 9,92,599 మంది దరఖాస్తు చేసుకోగా.. 5,83,213 మంది మాత్రమే పరీక్ష రాశారు. వీరిలో సెప్టెంబర్‌లో జరిగిన మెయిన్స్ రాత పరీక్షకు 14,627 మంది ఉత్తీర్ణత సాధించగా..వీరిలో వ్యక్తిగతంగా మౌఖిక పరీక్షకు 2,845 మంది ఎంపికయ్యారు. తుది ఫలితాల్లో 1,009 మంది అభ్యర్థులను వివిధ సర్వీసుల్లో నియామకాలకు యుపిఎస్‌సి ప్రతిపాదించింది. వీరిలో 725 మంది పురుషులు కాగా, 284 మంది మహిళలు ఉన్నారు. వీరిలో జనరల్ కేటగిరీలో 335 మంది, ఇడబ్ల్యుఎస్ నుంచి 109, ఒబిసి నుంచి 318, ఎస్‌సి కేటగిరీలో 160, ఎస్‌టి కేటగిరీ నుంచి 87 మంది చొప్పున ఉన్నారు.

టాప్ -5 ర్యాంకర్లు వీరే..

ఈ ఏడాది సివిల్స్ తుది ఫలితాల్లో మహిళలు అదరగొట్టారు. ప్రథమ, ద్వితీయ ర్యాంకులతో పాటు టాప్ 5 ర్యాంకుల్లో ముగ్గురు, టాప్ 25 ర్యాంకుల్లో 11 మంది మహిళలు విజయదుందుబి మోగించారు. శక్తి దూబే ప్రథమ ర్యాంకుతో సత్తా చాటగా.. హర్షిత గోయల్ (2), అర్చిత్ పరాగ్ (3), షా మార్గి చిరాగ్(4), ఆకాశ్ గార్గ్ (5) ర్యాంకుల్లో మెరిశారు.

మెరిసిన తెలుగు తేజాలు


తెలుగు రాష్ట్రాల నుంచి సత్తా చాటిన విద్యార్థుల్లో ఇ.సాయి శివాని 11వ



ర్యాంకుతో మెరిశారు. ఆమె వరంగల్‌లోని శివనగర్‌కు చెందిన రాజు, రజిత దంపతుల ప్రథమ పుత్రిక. ఇటీవల జరిగిన టిజిపిఎస్‌సి గ్రూప్ పరీక్షల్లో జోనల్‌వైజ్‌లోనూ 11వ ర్యాంకు సాధించిన సాయి శివాని.. సివిల్స్ ఫలితాల్లోనూ అదే ర్యాంకుతో సత్తా చాటడం విశేషం. అలాగే, సివిల్స్ ఫలితాల్లో బాన్న వెంకటేశ్ 15వ ర్యాంకు సాధించారు. 2023లో సివిల్స్ ఫలితాల్లో 467వ ర్యాంకు సాధించిన వెంకటేశ్ ప్రస్తుతం.. హైదరాబాద్‌లో ఐపిఎస్ శిక్షణ తీసుకుంటున్నారు. మరోవైపు అభిషేక్ శర్మ 38, రావుల జయసింహారెడ్డి 46, శ్రవణ్‌కుమార్ రెడ్డి 62, సాయి చైతన్య జాదవ్ 68, ఎన్ చేతనరెడ్డి 110, చెన్నంరెడ్డి శివగణేష్ రెడ్డి 119, చల్లా పవన్ కల్యాణ్ 146, ఎన్.శ్రీకాంత్ రెడ్డి 151, నెల్లూరు సాయితేజ 154, కొలిపాక శ్రీకష్ణసాయి 190వ ర్యాంకులతో అదరగొట్టారు.

# సివిల్స్‌లో మెరిసిన తెలుగు తేజాలు వీళ్లే..

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: సివిల్స్ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు సత్తా చాటారు. ఎట్టబోయిన సాయి శివానికి 11వ ర్యాంకు వచ్చింది. ఇక బన్నా వెంకటేశ్ 15వ ర్యాంకు సాధించాడు. అభిషేక్ శర్మకు 38వ ర్యాంకు, రావుల జయసింహారెడ్డికి 46వ ర్యాంకు, శ్రవణ్‌కుమార్ రెడ్డికి 62వ ర్యాంకు, సాయి చైతన్య జాదవ్‌కు 68వ ర్యాంకు, ఎన్ చేతనరెడ్డికి 110వ ర్యాంకు, చెన్నంరెడ్డి శివగణేష్ రెడ్డికి 119వ ర్యాంకు వచ్చాయి. అయితే ఈసారి టాప్-10 జాబితాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు ఒక్కరు కూడా లేరు. శక్తి దూబే అనే అభ్యర్థికి ఫస్ట్ ర్యాంకు వచ్చింది. ఆ తర్వాత హర్షిత గోయెల్, డోంగ్రే అర్చిత్ పరాగ్, షా మార్గి చిరాగ్, ఆకాశ్ గార్గ్, కోమల్ పూనియా వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు ర్యాంకులు సాధించారు. ఆయుషి బన్సల్, రాజ్‌కృష్ణ ఝా, ఆదిత్య విక్రమ్ అగర్వాల్, మయాంక్ త్రిపాఠిలు వరుసగా 6 నుంచి 10 ర్యాంకులు దక్కించుకున్నారు. కాగా కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మొత్తం 1056 ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ తదితర పోస్టుల భర్తీకి గత ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదలైంది.




జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. అందులో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 20 నుంచి 29వ వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. మెయిన్స్‌లో సత్తాచాటిన వారికి జనవరి 7నుంచి ఏప్రిల్ 17వరకు దశల వారీగాపర్సనల్ ఇంటర్వ్యూలు చేశారు. తాజాగా తుది ఫలితాలను ప్రకటించారు. మొత్తం 1,009 మందిని యూపీఎస్సీ ఎంపిక చేయగా జనరల్ కేటగిరీలో 335 మంది, ఈడబ్ల్యూఎస్ నుంచి 109 మంది, ఓబీసీ నుంచి 318 మంది, ఎస్సీ కేటగిరీలో 160 మంది, ఎస్టీ కేటగిరీ నుంచి 87 మంది చొప్పున ఉన్నారు.

# ఈనెల 29నుంచి హజ్‌యాత్ర

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 22 : మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే హజ్ యాత్రకు శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి ఈనెల 29 నుంచి మే 29 వరకు విమాన సర్వీసులు అందుబాటులో ఉంటాయని మైనార్టీ సంక్షేమ శాఖ సంచాలకులు షేక్ యాస్మిన్ భాష అన్నారు. హజ్ హౌస్‌లో ఏర్పాటుచేసిన సమన్వయ సమావేశంలో మంగళవారం ఆమె పాల్గొని మాట్లాడారు. తెలంగాణ, ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర సహా పలురాష్ట్రాల నుంచి ఈ ఏడాది 11వేల మంది హజ్‌యాత్ర చేయనున్నట్లు తెలిపారు. మదీనాకు ఏప్రిల్ 29 నుంచి మే13 వరకు, జిద్దాకు మే 16 నుంచి మే 29 వరకు విమానాలు




నడుస్తాయని తెలిపారు. జిద్దా నుంచి తిరిగి వచ్చే విమానాలు జూన్ 12 నుంచి జూలై 9 వరకు మధ్య నడుస్తాయని, 31 విమానాలు యాత్రికులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సజ్జాద్ అలీ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఇర్ఫాన్ షరీఫ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో చెరువులను అభివృద్ధి చేయాలి

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 22:అమృత్ తెలంగాణ: కూకట్‌పల్లి నియోజకవర్గంలో పలు చెరువులను అభివృద్ధి చేశామని, మిగిలిపోయిన చెరువులను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కురుమయ్యగారి నవీన్ కుమార్ కోరారు. మంగళవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గంలో 9 చెరువులు, రెండు కుంటలను అభివృద్ధి చేయాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో చెరువు సుందరీకరణ పనులను చేపట్టామని, మిగిలిన పనులను పూర్తి చేయాలని కోరారు. రంగనాథుని (ఐడీయల్) చెరువు, బోయిన చెరువు, ముళ్లకత్వ చెరువు, నల్లచెరువులలో కొంత భాగం సుందరీకరణ పనులు చేశామని, వాటిపై కోర్టు కేసుల దృష్ట్యా ఆ పనులను పూర్తి చేయలేకపోయామని తెలిపారు. న్యాయస్థానంలో కేసులను పరిశీలించి మిగిలిన సుందరీకరణ పనులను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా చెరువు పరిసర ప్రాంతాల్లో ఉన్న భూయజమానులు/ కొనుగోలు చేసిన వారు ఎవరైనా ఉంటే వారికి టీడీఆర్ రూపంలో నష్టపరిహారాన్ని అందించాలని కోరారు. చెరువులను అభివృద్ధి చేసే క్రమంలో నల్లచెరువు ఐడీయల్ లాంటి చెరువులలో మురుగునీరు చేరకుండా నాలా డైవర్షన్ చేయాలని, ఆలస్యం చేయకుండా పనులు ప్రారంభించాలన్నారు. చెరువులను కబ్జా చేసిన వారిపై పార్టీలకతీతంగా చర్యలు తీసుకోవాలని, అభివృద్ధిలో మాత్రం జాప్యం జరగకుండా చూడాలని కోరారు. దీనికి హైడ్రా కమిషనర్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి భూయజమానులు, కొనుగోలుదారుల వివరాలను సేకరించి.. టీడీఆర్ ఇప్పించేందుకు చర్యలు చేపడుతారని,



చెరువుల అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే అమృత్ నగర్ తండాలో ముంపు సమస్య బాధితులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని కోరారు. వర్షాకాలంలో ఆ ప్రాంతంలో డ్రైనేజీ నీరు ఇండ్లలోకి చేరుతుందని, ముంపు బాధితులుగా ఆ ప్రాంతంలో 70 కుటుంబాలను గుర్తించి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించే పనులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ముంపు బాధితులకు కైతలాపూర్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని కోరారు. ఈ సమస్యను పరిశీలించి చర్యలు తీసుకుంటారని కమిషనర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# చరిత్రలో నిలిచిపోయేలా బీఆర్ఎస్ రజతోత్సవ సభ

పెద్దవూర, ఏప్రిల్ 22 :అమృత్ తెలంగాణ: ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. పెద్దవూర మండల కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. సభకు బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్నారని అన్నారు. సభలో కేసీఆర్ మాట్లాడే స్పీచ్ కోసం ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారని చెప్పారు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అతి తక్కువ సమయంలోనే ప్రజాదరణ కోల్పోయిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో



అభాసుపాలైందని తెలిపారు. కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయిన ప్రజలు ఇప్పుడు గోసపడుతున్నారని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి సాధించిందని తెలిపారు. రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వమే రక్ష అని ప్రజలు నమ్ముతున్నారని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆప్కాబ్ మాజీ ఛైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి, గోనె విష్ణువర్ధన్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు జటావత్ రవినాయక్, మాజీ ఎంపీపీ సుందర్‌రెడ్డి, రమావత్ రవినాయక్, పాల్గొన్నారు.

## ఇంటర్‌లో ఫెయిల్ అయ్యామని ముగ్గురు విద్యార్థుల ఆత్మహత్య

మన్సూరాబాద్, ఏప్రిల్ 22: అమృత్ తెలంగాణ:ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేదన్న మనోవేదనతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. హయత్ నగర్, తట్టి అన్నారం, వైయస్సార్ కాలనీకి చెందిన సుక్క రవికుమార్ కూతురు సుక్క అరుంధతి(17) ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీ చదువుతున్నది. మంగళవారం విడుదలైన పరీక్ష ఫలితాల్లో బాటనీ సబ్జెక్టులో అరుంధతి ఫెయిల్ అయింది. దీంతో తీవ్ర మనస్థాపం చెందిన విద్యార్థిని మధ్యాహ్నం ఇంట్లో ఉరివేసుకున్నది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం నాగోల్ లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. అరుంధతిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.

# విద్యార్థులు ఉన్నత చదువులుచదివి కలలను సహకారం చేసుకోవాలి శాసనసభ్యులు పాయల్ శంకర్




అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : జైనథ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పి యం శ్రీ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఎంపీ గొడం నాగేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ నాగేష్ మాట్లాడుతూ, మధ్యన భోజనంతోపాటు విద్యార్థులకు అన్ని సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. చదువు పట్ల నరేంద్ర మోడీకి ఎంతగానో దూర దృష్టి ఉండడంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు టింకరింగ్ ల్యాబ్ లతోపాటు, రాష్ట్రంలో కొన్ని పాఠశాలను ఎంచుకొని పి ఎం శ్రీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాఠశాలకు అవసరమైన నిధులను సమకూర్చేందుకు ఈ పథకం అందుబాటులో ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు ఇలాంటి సదుపాయాలు ఉపయోగించుకొని పాఠశాలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. అంతకుముందు ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ. అదిలాబాదుకు యూనివర్సిటీలు ఏర్పాటు చేసేందుకు కేంద్రానికి లేఖ రాయడం జరిగిందని తెలిపారు. అదిలాబాద్ జిల్లాను విద్యావ్యవస్థలో అగ్రగామిగా నిలిచేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్ది లక్ష్మన్న, డీఈవో, ఉపాధ్యాయులు, దయనాద్ రెడ్డి, రమేష్,రవీందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెళ్లికి హాజరైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ బేల న్యూస్ పెళ్లికి హాజరైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి బేల మండలకేంద్రంలోని గణేష్ గార్డెన్ లో చంద్రకాంత్ భోక్రే కూతురు వివాహానికి హాజరై నూతనవధూవరులను ఆశిర్వదించిన తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి .. వారి వెంట భోక్రే శంకర్, మాజీ జెడ్పిటిసి రామ్‌దాస్ నక్లే, మాజీ మార్కెట్ చైర్మన్ వామన్ వాంకడే , మాజీ సర్పంచ్ రూప్ రావు వాంక్డే , విపిన్ ఠాక్రే ,రమేష్ భుబన్, ఈశ్వర్ ధోతే , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ గుండావార్, విజయ్ దర్ణే , అవినాష్ ఘోడే , మావల మండల అధ్యక్షుడు ధర్మపురి చంద్రశేఖర్ నాయకులు నలిమెల నవీన్ రెడ్డి, హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నూతన వధువు వరులను దీవించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

# భూ భారతి, హౌసింగ్ రాజీవ్ యువ వికాసం, డ్రింకింగ్ వాటర్ పై గూగుల్ మీట్ ద్వారా జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లాలో భూ భారతి చట్టం మండలాల్లో జరుగుతున్న అవగాహన సదస్సులలో రైతులు, రైతు అసోసియేషన్, NGOs% సిటిజన్స్, ప్రజాప్రతినిధులు అందరూ సదస్సులో పాల్గొనేలా చూడాలని, భూ భారతి పోర్టల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని, అవగాహన సదస్సులో రైతుల సమస్యలు, సందేహాలను నివృత్తి చేయాలని, ఫిర్యాదులను స్వీకరించాలని ప్రతీ సదస్సులో ఎన్ని గ్రీవెన్స్ వచ్చాయో మిమిట్ టూ మినిట్ తయారు చేయాలని కలెక్టర్ తహసీల్దార్లను ఆదేశించారు జిల్లాలోని అన్ని మండలాల్లో ఒక్కొక్క మండలం లో రెవెన్యు గ్రామంగా గుర్తించి భూ భారతి చట్టం పూర్తిగా అమలయ్యే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని ఆన్నారు. పైలెట్ గ్రామంగా ఎంపికైన వారికి వర్క్ షాప్ హైదారాబాద్ లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో బెస్మెట్ వరకు పూర్తి చేసిన లబ్ధిదారుని అకౌంట్ లో ప్రతి సోమవారం డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఆదివారం నుండి సోమవారం వరకు వారం లో ఎంత మంది లబ్ధిదారులు బెస్మిట్ పూర్తి చేసుకుంటారో ఆన్ లైన్ లో అప్ లోడ్ అయిన వారికి వెంటనే సోమవారం మధ్యహ్నం లోగా లక్ష రూపాయలు వారి అకౌంట్ లో జమ చేయడం జరుగుతుందన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల మార్కవుట్, గ్రౌండింగ్ వివరాలు

జిల్లాలోని 17 మండల/మున్సిపాలిటీ లలో 17 పైలెట్ గ్రామాల్లో ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇళ్లు ఫేస్ 1 లో 2148 అప్రూవల్ అయిన వాటిలో మార్కవుట్, 1022 బెస్మిట్1022 లో ఆన్లైన్ 105, ఆఫ్ లైన్ 13. మొత్తం 118 బెస్మేటి పూర్తి చేయడం జరిగిందని అందులో 50 మందికి లక్ష రూపాయల చొప్పున లబ్దిదారుల అకౌంట్ లో జమ చేయడం జరిగిందన్నారు. ఫేస్ 2 లో మార్కవుట్ కానీ వాటిని వచ్చే నెల 5 వరకు పూర్తి చేయాలని తదనంతరం ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని ఆన్నారు. అర్బన్, రూరల్, మున్సిపల్ కు సంబంధించి ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకోలేని వారికి shg ద్వారా లోన్ ఇప్పించాలని ఆన్నారు. అలాగే ఇళ్ల నిర్మాణం కొరకు మేస్త్రీలను మండలానికి 10 మందిని గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలని ఆన్నారు.

1.ఆదిలాబాద్ , పిప్పలధారి
2) బజార్హత్నూర్, అంధ్గూడ
3) బేల, డోప్టాల
4)భీంపూర్, బెల్సరిరాంపూర్
5) బోథ్ కుచ్లాపూర్
6).గాధిగూడ. సాంగ్వి
7) గుడిహత్నూర్. వైజాపూర్
8). ఇచ్చోడ. నవేగావ్
9. )ఇంద్రవెల్లి. గట్టెపల్లి.
10) జైనథ్ పిప్పర్వాడ
11) మావల. వాఘపూర్
12) నార్నూర్. బాబార్ఝరి
13) నేరడిగొండ వాంకిడి
14) సిరికొండ. రిమ్మ
15) తలమడుగు లక్ష్మీపూర
16) తాంసి. హస్నాపూర్
17) ఉట్నూర్. మత్తడిగూడ

అంతకు ముందు రెవెన్యు, గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్ని జిల్లాల కలెక్టర్లతో భూ భారతి, హౌసింగ్ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి భూ భారతి చట్టం పై పూర్తి అవగాహన ప్రజల్లో కల్పించాలని ఆన్నారు.

ఈ గూగుల్ మీట్ లో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, rdo వినోద్ కుమార్, సీఈఓ జితేందర్, సంభందిత అధికారులు, ఎంపీడీవో, mpo, తదితరులు పాల్గొన్నారు జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# ఎంపీ నగేష్ సన్మానిస్తున్న తలమడుగు మండల నాయకులు గోడం నగేష్ తలమడుగు మండల బిజెపి నాయకులు శాలువతో సన్మానించి ధన్యవాదాలు తెలపడం జరిగింది



ఎంపీ నగేష్ సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : తలమడుగు మండలానికి ఎన్ ఆర్ టీ జి ఎస్ సి సి రోడ్స్ కు 1 కోటి 50 వేల రూపాయలు నిధులను అలాగే kolam గుడాలకు 1 కోటి 80 లక్షలు మా మండలానికి కేంద్రం యొక్క నిధులు ఇచ్చినందుకు అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కనపర్తి చంద్రకాంత్ ఎక్స్ జెడ్పిటిసి జక్కుల ప్రభాకర్ బీజేవైఎం మండల అధ్యక్షులు దాతాజీ కిరణ్ గిరిజన మోర్చా అధ్యక్షులు బోండ్ల వెంకటస్వామి పాయల్ జ్ఞానదేవ్ శార్త స్వామి

నారాయణరెడ్డి మోహన్ రెడ్డి అశోక్ రెడ్డి శ్రీనివాస్ రాంజీ సంతోష్ ప్రేమేందర్ రెడ్డి రామ్ రెడ్డి రజినీకాంత్ కోరండ్ల పురుషోత్తం శ్రీనివాస్ రెడ్డి కైలాస్ కిష్టు శైలేందర్ సంజయ్ అశోక్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే రామారావు పటేల్ చేతుల మీదుగా పౌరాణిక, ఆహార్య బ్రహ్మ,నంది అవార్డుల గ్రహీతకు గణ సన్మానం,



అవార్డుల గ్రహీత సీని కళాకారుడు బాపనపల్లి వెంకట స్వామిని, సన్మానిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్



పౌరాణిక ప్రదర్శనలు ఇస్తున్న కళాకారుడు, రంగస్థలం,సినీ నటుడు బాపనపల్లి వెంకటస్వామి రావణబ్రహ్మ వేషధారణలో

నిర్మల్ జిల్లా బైంసా ఏప్రిల్ 22 అమృత్ తెలంగాణ బైంసా పట్టణంలో మంగళవారం ప్రముఖ రంగస్థల నటుడు,సినీ నటుడు,మేకప్ ఆర్టిస్ట్,పలు విశిష్ట అవార్డుల గ్రహీత,కళాకారుడు బాపనపల్లి వెంకటస్వామి నీ ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్, తన కార్యాలయంలో """""రావణబ్రహ్మ"""""ఏకపాత్రాభినయ ప్రదర్శన అనంతరం శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ మాట్లాడుతూ ఇంతటి గొప్ప కళాకారులు మాన నియోజకవర్గం విచ్చేసి పౌరాణిక ప్రదర్శనలు ఇవ్వడం,మన సంస్కృతి సాంప్రదాయాలను,నైతిక విలువలను పెంపొందించడం, హర్షించదగ్గ, అభినందించదగ్గ విషయమని తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంఘ సేవకుడు,సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి, బాసర మండల మాజీ జెడ్పిటిసి సావుండ్లి రమేష్ పలువురు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని మార్చే హక్కు ఎవరికి లేదు

## అంబేద్కర్ ను అవమానపరిచింది కాంగ్రెస్సే

## తిమ్మాపూర్ లో బిజెపి ఆధ్వర్యంలో గావ్ చలో అభియాన్

## దళితవాడలో అందరితో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



తిమ్మాపూర్ దళితవాడలో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్




తిమ్మాపూర్ గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా ముధోల్ ఏప్రిల్22 అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గం లోని తిమ్మాపూర్ గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మార్చే హక్కు ఎవరికీ లేదని, సూర్య చంద్రులు ఉన్నంతవరకు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మన దేశంలో అమలవుతుందని అన్నారు. గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రి తిమ్మాపూర్ గ్రామంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దళితవాడలో భోజనం చేసిన సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ ను అవమానపరిచింది కాంగ్రెస్ పార్టీ యేనన్నారు. కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీపై దుష్ప్రచారాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. పంచ తీర్థాల పేరుతో అంబేద్కర్ స్మారకార్థం కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి చేపడుతుందన్నారు. అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చి సత్కరించిన ఘనత బిజెపిదేనన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల జిల్లా కన్వీనర్ సాంప్లీ రమేష్, మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, బైంసా మండల బిజెపి అధ్యక్షురాలు సిరంసుష్మారెడ్డి,నాయకులుపండిత్ రావ్, వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల కన్వీనర్ సాయినాథ్,కో కన్వీనర్ దేవదాస్, మాజీ ఎంపీటీసీ అశోక్, మాజీ సర్పంచ్ రమేష్, పెండ్ పెల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్,బూత్ ఇన్చార్జిలు రామరావ్, దుబాయ్ శీను,నాయకులు చందర్ పటేల్, భోజరాం పటేల్, నాగన్న, సాయి, ఆయా గ్రామాలనుండిబిజెపినాయకులు,తిమ్మాపూర్ గ్రామస్తులు,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడి ప్రారంభోత్సవానికి రావాలని మాజీ ఎమ్మెల్యే కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న గ్రామ పెద్దలు

నిర్మల్ జిల్లా ముధోల్ ఏప్రిల్ 22 అమృత్ తెలంగాణ రువ్వి గ్రామంలో గ్రామ దేవత కోనేరు పోచమ్మ గుడి ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి.విట్టల్ రెడ్డి, మరియు ముధోల్ మాజీ ఎంపీపీ అఫ్రోజ్ ఖాన్ కు ముధోల్ మాజీ జెడ్పిటిసి సురేందర్ రెడ్డి,కి బ్రహ్మం గావ్ మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, కి ఆహ్వాన పత్రికను రువ్వి గ్రామ పెద్దలు మరియు గ్రామ మాజీ సర్పంచ్ గౌతం అందించడం జరిగింది



గుడి ప్రారంభోత్సవానికి రావాలని మాజీ ఎమ్మెల్యే కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న గ్రామ పెద్దలు

# మా ఇంటి స్థలాన్ని ఇప్పించండి సారూ.. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడికి బాధితుల మొర

పెద్దపల్లి అమృత్ తెలంగాణ:పట్టణం భూమ్ నగర్‌లో తమకు సంబంధించిన ఇంటి స్థలం భూమిలో కొంతమంది సంబంధం లేని వ్యక్తులు ఇల్లు కబ్జా చేసి, తప్పుడు మార్గంలో రిజిస్ట్రేషన్ చేయించుకుని, కులం పేరుతో బూతులు తిడుతూ తమను ఇబ్బందులకు గురి చేస్తూ చంపడానికి ప్రయత్నిస్తున్నారని, జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ను కలిసి బాధితులు తమ గోడును వెల్లబోసుకుంటూ సమస్యలను వివరిస్తూ మొర పెట్టుకున్నారు. అనంతరం తమకున్న డాక్యుమెంట్లను చూపించి సమస్య తీర్చాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం రాత్రి 9 గంటలకు ఎన్టీపీసీ గెస్ట్ హౌస్‌లో, పెద్దపల్లి పట్టణం భూమ్ నగర్‌కు సంబంధించిన ఇంటి స్థలం భూమి బాధితులు మన్యంపల్లి యేసుమని, రాజ్యలక్ష్మి జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులుడు వడ్డేపల్లి రామ్ చందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను తెలియజేశారు. పెద్దపల్లి పట్టణం భూమ్ నగర్‌లో తమ భర్తల కష్టార్జితంతో సర్వే నెంబర్ 668లో కొనుగోలు చేసిన ఇంటి స్థలం భూమిని కొంతమంది రాజకీయ నాయకుల అండతో, పెద్దపల్లికి చెందిన దేవరకొండ సత్యనారాయణ, దేవరకొండ నరసింహచారిలు, జిల్లా కోర్టు నుండి హైకోర్టు వరకు మాకు అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికీ కోర్టు తీర్పులను ధిక్కరించి మమ్మల్ని కులం పేరుతో తిడుతూ నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ దృష్టికి తీసుకువెళ్లారు.

# గుర్రాలపాడులో గంజాయి చాక్లెట్లు పట్టివేత

అమృత్ తెలంగాణ:గుర్రాలపాడు సమీపంలోని వినాయక గ్రానైట్ ఫ్యాక్టరీ వెనుక భాగంలో నివాసం ఉంటున్న కూలీల ఇండ్ల సముదాయాల్లో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బి.చంద్రమోహన్ ఆధ్వర్యంలో ముమ్మర సోదాలు చేశారు. ఈ క్రమంలో బానోతు హరియా అనే వ్యక్తి ఇంట్లో నిర్వహించిన సోదాల్లో 5.80 కేజీల గంజాయి చాక్లెట్లను పట్టుకున్నట్లు తెలిపారు.

# వాహనాల నిర్వహణ క్రమం తప్పకుండా చేయాలి.

**ప్రతి వాహనాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలి**
**పోలీసు వాహన డ్రైవర్లకు శిక్షణ తరగతులు.**
**ప్రతి వాహనంలో డాష్ కెమెరాల ఏర్పాటు.**
**వాహనం యొక్క ఇంజన్, పరికరాలు, పనిముట్ల ఉపయోగాలు తెలుసుకోవాలి.**
**సిబ్బంది ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు, నగదు రివార్డులు అందిస్తాం.**
**వాహనాలు నడిపే క్రమంలో ప్రతిక్షణం అప్రమత్తత తో ఉండాలి.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఈరోజు స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరం నందు మోటార్ వెహికల్ కార్యాలయంలోని జిల్లా పోలీసు అధికారుల వాహనాలకు మరియు జిల్లా పోలీసు డ్రైవర్లకు శిక్షణ తరగతుల కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పాల్గొని సిబ్బందికి సూచనలు చేయడం జరిగింది. సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి వాహనం నందు డాష్ కెమెరా లు ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని సరైన విధంగా పద్ధతిలో ఉంచుకోవాలని తెలియజేసారు. డాష్ కెమెరాలు ప్రమాదాలు సంభవించినప్పుడు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అదేవిధంగా హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ప్రతి ఒక్కరికి సమానమైన పనిని కల్పిస్తూ ఉండాలని, ఎవరిపై పక్షపాతం చూపించకుండా ఉండాలని అధికారులకు సూచించారు. వాహనాలను పార్కింగ్ స్థలాలలో మాత్రమే పార్కింగ్ చేయాలని అనవసరంగా రోడ్లపై, ఇతర ఇతర ప్రదేశాలలో పార్కింగ్ చేయకుండా చూడాలని సూచించండి. ప్రతి ఒక్క వాహన డ్రైవర్ కి వాహనం గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎలాంటి సమస్యలు తలెత్తిన ప్రాథమికంగా అంచనా వేసే విధంగా వాహనం యొక్క సాంకేతికతను తెలుసుకొని ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఉండే ఒక వాహనానికి ఇద్దరు డ్రైవర్ల చొప్పున కేటాయించడం జరిగిందని, వాహనం డ్రైవర్ల అందరికీ దాదాపుగా సమాన పనిని కల్పించాలని అధికారులను సూచించారు. పోలీస్ స్టేషన్లో నందు డ్రైవర్లు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనకుండా ఉండాలని, పోలీస్ స్టేషన్ అధికారులు సూచించిన అనవసరమైన పనులలో తలదురుచకుండా ఉండాలని సూచించారు. వాహన నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లకు ప్రశంసా పత్రాలు నగదు రివార్డులను అందజేసి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. వాహన నిర్వహణపై, పరిశుభ్రతపై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలని అధికారులను సూచించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న బ్లూ కోర్ట్ మరియు డయల్ 100 వాహనాలను సైతం పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, ఎం టి ఓ టి మురళి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కిచక టీచర్ అరెస్ట్.

**పాఠశాల విద్యార్థినుల పట్ల, టీచర్ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, లైంగికంగా వేధించిన పిఈటి టీచర్.**
**షీ టీం ఫిర్యాదుతో ఒక కేసు మరియు టీచర్ ఫిర్యాదుతో ఒక కేసు, రెండు కేసులు మావల పోలీస్ స్టేషన్లో నమోదు.**
**పాఠశాల, కళాశాల విద్యార్థులకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ ల పై అవగాహన కల్పిస్తున్నాం.**
**మహిళలు, యువతులు, విద్యార్థినిలు అత్యవసర సమయాలలో ఆదిలాబాద్ షీ టీం బృందాన్ని సంప్రదించండి.**
**ఆదిలాబాద్ షీ టీం నెంబర్ 8712659953**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ జిల్లాలోని మావల పోలీస్ స్టేషన్ నందు ఈరోజు ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ మావల పాఠశాల నందు పిఈటిగా పనిచేస్తున్న టీచర్ పై రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ మావల మండలం జడ్పిహెచ్ఎస్ పాఠశాల నందు పిఈటిగా విధులు నిర్వర్తిస్తున్న గుండి మహేష్ (54) s/o శ్రీనివాస్, ఆదిలాబాద్ పట్టణం, పాఠశాల నందు విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ఉన్న విషయాన్ని తెలుసుకొని, షీ టీం ఆదిలాబాద్ ఫిర్యాదు చేయగా మావల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇతన్ని ఈరోజు అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఇతనిపై నమోదైన కేసు వివరాలు క్రైమ్ నెంబర్ 159/25 తో 12 ఆఫ్ ఫోక్సో సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఒక యోగ టీచర్ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం వల్ల టీచర్ ఫిర్యాదుతో మరియొక కేసు నమోదు చేయడం జరిగిందని, కేసు వివరాలు క్రైమ్ నెంబర్ 158/25 తో సెక్షన్ 75 బిఎన్ఎస్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. రెండు కేసులలో విద్యార్థినుల పట్ల మరియు టీచర్ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి, విద్యార్థుల మరియు యోగా టీచర్ శరీర భాగాలను ముడుతూ శారీరకంగా వేధించాడని బాధితులు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. విద్యాబుద్ధులను ఆటలను నేర్పవలసిన టీచర్ అసభ్యకరంగా ప్రవర్తించడం శారీరకంగా వేధించడం సభ్య సమాజానికి చెడ్డ పేరును తీసుకొస్తుందని జిల్లా ఎస్పీ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా షీ టీం బృందాలను మరింత విస్తృతంగా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎలాంటి ఇబ్బందులు కలిగిన జిల్లాలోని మహిళలు యువతులు, విద్యార్థినిలు ఆదిలాబాద్ షీ టీం బృందాలను సంప్రదించాలని తెలియజేశారు. ఆదిలాబాద్ షీ టీమ్ బృందం ముఖ్యంగా విద్యార్థులకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ లపై అవగాహనాలను కల్పిస్తుందని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా షీ టీం బృందాలను సంప్రదించాలంటే 8712659953 నంబర్ కు ఫోన్ ద్వారా సంప్రదించాలని తెలిపారు. అలాగే మద్యం సేవించి విధులకు రావడం జరుగుతుందని, ఇలాంటి ప్రవర్తన తో ప్రభుత్వం విధులు నిర్వహించే వారిపై సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తూ చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అదేవిధంగా ఇతనిపై సంబంధిత శాఖకు శాఖపరమైన చర్యల నిమిత్తం సిఫార్సు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థినిలు తల్లిదండ్రులకు ఎలాంటి సమస్యలనైనా లైంగిక వేధింపుల పట్ల తెలిపినప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేయాలని జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అన్ని సహాయ సహకారాలు అందిస్తుందని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు..

# ట్రినిటీ విజయఢంకా



కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 22 :అమృత్ తెలంగాణ: ఇంటర్ ఫలితాల్లో ట్రినిటీ జూనియర్ కళాశాలలు రాష్ట్ర స్థాయి మారులు సాధించి విజయఢంకా మోగించాయని విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. కరీంనగర్‌లోని కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. సత్తాచాటిన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. కళాశాలల విద్యార్థుల ఫౌండేషన్ మెరుగుపరుస్తూ, కచ్చితమైన ప్రణాళికతో సిలబస్ పూర్తి చేసి తగినంత సమయం రివిజన్ కోసం ఉపయోగించడం వల్లే విద్యార్థులు రాష్ట్ర స్థాయి మారులు సాధించడానికి వీలయిందన్నారు. ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఒత్తిడిలేని విద్యా విధానం తమ ప్రత్యేకతని, విద్యార్థుల్లో వెనుకబాటుతనాన్ని గుర్తించి సరిచేయడం ద్వారా ఉత్తమ మారులు సాధించడం వీలైందని తెలిపారు. ఈ క్రమంలోనే ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ ఫలితాల్లో 470కి జీ మదురిమ 468, డీ సిరి వైష్ణవ్య, ఆర్ ఉమాదేవి, వికాశ సాహి, కే శశాంక్, ఎ లహరిక, ఈ అనూష, బీ వైష్ణవి, వీ అర్చన, మేకల వైష్ణవి, ఏ హారిక, కే శ్రీవర్ష, ఎస్ శ్రీజ, పీ రిషిక, జీ శరణ్య, ఫబిత ఐనాయత్, ఏం రశ్మిత, జీ నేహ, పీ నిఖిత 18 మంది విద్యార్థులు 467 మారులు, 45 మంది 466 పైన, 67 మంది 465 మారులపైన సాధించారన్నారు.మొదటి సంవత్సరం బైపీసీ విభాగంలో పీ సహస్ర, ఎల్ హేమ నందిని 440 మారులకు 438 మారులు సాధించారని, జీ సౌమ్య, కే విజయలక్ష్మి, సీహెచ్ హాసిని ముగ్గురికి 437 మారులు, 16 మంది విద్యార్థులకు 436 మారులు, 21 మంది విద్యార్థులు 435 మారులు సాధించారన్నారు. సీఈసీ విభాగంలో వై వైష్ణవి 496 మారులు, డీ రాహుల్ 490 మారులు, ఆర్‌పీ దీపిక 490 మారులు సాధించినట్లు చెప్పారు. ఎంఈసీ విభాగంలో భువనవిజయ్ 479 మారులు, ఏ శ్రావణి 467 మారులు పొందారని వివరించారు. అలాగే, ఇంటర్ రెండో సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో వీ రశ్మిత 995, జీ అజయ్, బీ హితేష్, సీహెచ్ బాలాజి, ఎం సంధ్య, కే ప్రణతి, కే సాయి సంహిత మొత్తం ఆరుగురు 994 మారులు, 11 మంది విద్యార్థులు 993 మార్కులు, 21 మంది 992 మార్కులు, 27 మంది 991 మార్కులు, 30 మంది విద్యార్థులు 990 మారుల పైన సాధించారని చెప్పారు. రెండో సంవత్సరం బైపీసీ విభాగంలో డీ జోత్న్నశ్రీ 996, వీ మహతి, కే పల్లవి 994 సాధించారన్నారు. నలుగురు విద్యార్థులు 993 మారుల పైన, ఏడుగురు విద్యార్థులు 992 మారులపైన, 12 మంది 991 మారులపైన 16 మంది 990 మారులపైన సాధించారని చెప్పారు.

# సామాన్యుడు శాస్త్రజ్ఞుడైన వేళ!



అమృత్ తెలంగాణ అతడో పల్లెటూరి రైతు. అతనికున్నదల్లా ఓ పంపుసెట్టు. అదే అతని ప్రాణం, జీవనాధారం. దాని అంగాంగమూ అతనికి తెలుసు. దాని ప్రతి కదలికా అతని కనుసన్నల్లోనే జరుగుతుంది. అప్పుడప్పుడూ అది మొరాయిస్తుంది. అయితేనేం? దాన్ని బుజ్జగించి (మరమ్మత్తు చేసి) దారిలో పెట్టుకోవడం అతనికి చిటికెలోపని! ఆ రైతు కొడుక్కి పదేళ్లు. వాడికి ఈ పంపుసెట్టు పని అంటే మహా సరదా.

జుగాడ్ ఇలా పుట్టింది

ఒకరోజు మన రైతు మెదడులో మెరుపులా ఓ ఆలోచన మెరిసింది. "ఈ డీజిల్ పంపు సెట్టుని బండి చక్రాలకు జత చేస్తే ఎలా ఉంటుంది" ఇదీ అతని ఆలోచన వడ్రంగి దగ్గరికి వెళ్లి ఓ బండి చేయించాడు చక్రాలకు టైర్లు తొడిగించాడు. పంజాబులో చెడిపోయిన సైనిక జీపులు కావలసినన్ని దొరుకుతాయి. వాటి నుంచి కొంత సామగ్రి సంపాదించాడు. ఇంకేం మన బండికి స్ప్రింగు, షాక్ అబ్జార్బర్లు, గేరు బాక్స్, క్లచ్, స్టీరింగ్ అన్నీ సమకూరాయి. ఇప్పుడు బండి చక్రాలకు పంపు సెట్టును ఓ బెల్టుతో మన రైతు అనుసంధానించాడు. అంతా కలిపి రు.40 వేలు ఖర్చయింది. పదిమంది దీంట్లో ఎక్క వచ్చు. గంటకు 40 కిలోమీటర్లు పోతుంది .దీనికి "మారుత" అనే పేరు పెట్టి మన రైతు గారు సకుటుంబంగా ఎక్కి "చల్ చల్ బండి "అంటూ షికార్లు కొట్టసాగాడు.

ఇంకేముంది చూస్తుండగానే ఇది "రైతు మోటారుగా" మారిపోయింది. రైతులందరూ ఇదే దారి పట్టారు. కొందరైతే ఈ వాహన నిర్మాణ కళా కౌశలం కరతలామలకం చేసుకొని నిపుణులైపోయారు! వాడుకలో దీనిపేరు "జుగాడ్" గా స్థిరపడింది పంజాబ్ నుండి హర్యానాకు, అక్కడి నుండి రాజస్థాన్ కు పాకి పోయింది. క్రమంగా ఈ "పల్లెటూరు టాక్సీ" ధర కూడా తగ్గిపోయింది. సొంతదారులే రిపేర్లు చెయ్యడం నేర్చుకోవడంతో పోషణా పాలనా మరింత సులువై కంపెనీ వాహనాలకు కష్టకాలం వచ్చేసింది! (పాపం రోడ్డు రవాణా అధికారులకు ఎక్కడా లేని సిగ్గూ చిరాకూ పుట్టుకొచ్చి వుంటాయి)

తేనెటీగలతో మాజిక్కు

పాటియాలో మరో రైతు. అక్కడో వ్యవసాయ విజ్ఞాన కేంద్రం వుంది దాని సాయంతో అక్కడి రైతులు సంవత్సరానికి నాలుగు పంటలు పండిస్తున్నారు .అయినా "సరిపోక " మన రైతు ఒకరోజు ఆ కేంద్రానికి వెళ్లి "నేను మధ్యంతర పంటగా పొద్దు తిరుగుడు వేశాను" అని అక్కడి శాస్త్రజ్ఞులకు సెలవిచ్చాడు. వాళ్ళకి చిర్రెత్తుకొచ్చింది.

"ఆశపోతు అమాయక శిఖామణి" అనుకొని "పొద్దుతిరుగుడు కూడా వేస్తే పక్షులు ఎక్కువై అసలు పంటకే మోసం వస్తుంది తెలుసుకో" అని మందలించారు. అందుకా ఆ రైతు "ఇన్నాళ్ళ నుంచి వ్యవసాయం చేస్తున్నా. ఆ మాత్రం తెలీదా నాకు. అందుకే పొలంలో తేనెటీగలను కూడా పెంచుతున్నా" అని చెప్పి వాళ్ళని "ఓరి పిచ్చి దద్దమ్మల్లారా" అన్నట్టు చూసాడు "తేనెటీగలు పక్షులకు ప్రత్యామ్నాయ ఆహారం ఇచ్చి పంటజోలికి పోకుండా చూస్తాయి". దీనికి జవాబు దొరక్క, ఏ పిహెచ్ డి కి దీన్ని ఎవరూ సబ్జెక్టుగా తీసుకున్న దాఖలా కనిపించక శాస్త్రజ్ఞులంతా జుట్టు పీక్కొన్నారు. రైతు మాత్రం నాలుగు పంటలు, పొద్దు తిరుగుడుతో పాటు కావలసినంత తేనె కూడా 'పండించుకున్నాడు'.

అంతా శ్రమైకజీవన ఫలం ఇలాంటి కథలు ఎన్నైనా చెప్పొచ్చు. కానీ ఆదిమ మానవుడు గుహాంతరాల నుంచి ప్రస్థానం ప్రారంభించి, సహస్రాబ్దాలనూ సముద్రాలనూ దాటి ఇంత దూరం ప్రయాణించడమంతా ఎలా జరిగింది? సామాన్య మానవుడి శ్రమైక జీవనం, అనుభవ పాండిత్యం, వ్యవహార విజ్ఞానం, ఆలోచనా శైలి, పని నైపుణ్యం, కళా కౌశలం కంటే శాస్త్రాన్నీ, చరిత్రనూ ఇంత దూరం నడిపించిన శక్తులేమున్నాయి? మన ఇతిహాస పురాణ కావ్యాల రచయితలుగా పండితులుగా కొందరిని మనం చెప్పుకోవచ్చు. కానీ వీటి మూలాలను మనం ఈ అనామక సామాన్య మానవ జీవన స్రవంతులనుంచి గాక ఎక్కడ వెతకాలి? ఈ ప్రశ్నలు మనల్ని వెంటాడుతాయి.

నేడు ఆయుర్వేద ఔషధాలు ఏ మహానుభావుల పేర్లతోనైనా చలామణి కావచ్చు. కానీ వాటిని వెతికి పట్టుకున్నదీ, పరీక్షించిందీ మన "అనాగరిక ఆటవికులే" కదా! చెకుముకి నుంచి నిప్పు రాజేసిన వాడు, కొయ్యదుంగల నుంచి చక్రాన్ని దొర్లించిన వాడు సగటు మనిషి గాక మరెవడని గదా మనం గుర్తించాల్సింది? సమిష్టి జీవన పోరాటం నుంచి గాక ఇవన్నీ ఎక్కడి నుంచి పుట్టుకొచ్చాయి అని గదా మనం తర్కించాల్సింది. శాస్త్రం రెక్కలు తొడిగాక, పరిశోధనా సంస్థలు వెలిశాక, విశ్వ రహస్యాలను ఛేదించే రోజు వచ్చాక శాస్త్రమూ సగటు మనిషీ ఎవరికి వారైపోతున్నారా? ఈ సహస్రాబ్దపు మహా మేధావులెవరు? తత్వవేత్తలెవరు? పరిశోధకులెవరు? కళాకారులెవరు అని మనం చేసే సర్వేలలో ఈ సామాన్యులకు స్థానం ఎక్కడైనా దొరుకుతోందా?

ఆధారం : "స్రోత్" హిందీ సైన్సు పత్రికఅనుసృజన : విఠపు బాల సుబ్రహ్మణ్యం



: అమృత్ తెలంగాణ బ్యూరో
సీనియర్ రిపోర్టర్ కేవల్ రాములు,

# ఆమోదం పొందిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులంతా క్రమబద్ధీకరణకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : ఎల్ఆర్ఎస్ (లే అవుట్ల క్రమబద్ధీకరణ) కు దరఖాస్తు చేసుకున్న వారిలో ఆమోదం పొందిన దరఖాస్తుదారులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణకు ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంతాల పరిధిలలో ఎల్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ రుసుములో 25 శాతం రాయితీ కల్పించిదన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులంతా రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించాలని తెలిపారు. ఏప్రిల్ 30 వ తేదీతో ఈ రాయితీ అవకాశం ముగుస్తుందన్నారు. కావున దరఖాస్తుదారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన రుసుములు చెల్లించాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.




# సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ - 2025 గోడప్రతులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్లు, ఇతర అధికారులతో కలిసి సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ - 2025 గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా, విద్యార్థులు క్రీడల్లో శిక్షణను పొందాలన్న ఉద్దేశంతో, సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ ను ఏర్పాటు చేశామన్నారు. ఈ శిబిరం మే నెల ఒకటవ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఉంటుందన్నారు. ఈ సమ్మర్ స్పోర్ట్స్ క్యాంపు లో భాగంగా అనేకరకాల ఇండోర్, ఔట్ డోర్ ఆటల్లో విద్యార్థులకు శిక్షణను ఇస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, డిఈఓ పి. రామారావు, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.



## భూ భారతి, హౌసింగ్ రాజీవ్ యువ వికాసం, డ్రింకింగ్ వాటర్ పై గూగుల్ మీట్ ద్వారా జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ జిల్లాలో భూ భారతి చట్టం మండలాల్లో జరుగుతున్న అవగాహన సదస్సులలో రైతులు, రైతు అసోసియేషన్, NGOs సిటిజన్స్, ప్రజాప్రతినిధులు అందరూ సదస్సులో పాల్గొనేలా చూడాలని, భూ భారతి పోర్టల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని, అవగాహన సదస్సులో రైతుల సమస్యలు, సందేహాలను నివృత్తి చేయాలని, ఫిర్యాదులను స్వీకరించాలని ప్రతీ సదస్సులో ఎన్ని గ్రీవెన్స్ వచ్చాయో మిమిట్ టూ మినిట్ తయారు చేయాలని కలెక్టర్ తహసీల్దార్లను ఆదేశించారు జిల్లాలోని అన్ని మండలాల్లో ఒక్కొక్క మండలం లో రెవెన్యు గ్రామంగా గుర్తించి భూ భారతి చట్టం పూర్తిగా అమలయ్యే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. పైలెట్ గ్రామంగా ఎంపికైన వారికి వర్క్ షాప్ హైదారాబాద్ లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో బెస్మేట్ వరకు పూర్తి చేసిన లబ్ధిదారుని అకౌంట్ లో ప్రతి సోమవారం డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఆదివారం నుండి సోమవారం వరకు వారం లో ఎంత మంది లబ్ధిదారులు బెస్మిట్ పూర్తి చేసుకుంటారో ఆన్ లైన్ లో అప్ లోడ్ అయిన వారికి వెంటనే సోమవారం మధ్యహ్నం లోగా లక్ష రూపాయలు వారి అకౌంట్ లో జమ చేయడం జరుగుతుందన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల మార్కవుట్, గ్రౌండింగ్ వివరాలు

జిల్లాలోని 17 మండల/మున్సిపాలిటీ లలో

17 పైలెట్ గ్రామాల్లో ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇళ్లు

ఫేస్ 1 లో 2148 అప్రూవల్ అయిన వాటిలో మార్కవుట్, 1022 బెస్మిట్1022 లో ఆన్లైన్ 105, ఆఫ్ లైన్ 13. మొత్తం 118 బెస్మేటి పూర్తి చేయడం జరిగిందని అందులో 50 మందికి లక్ష రూపాయల చొప్పున లబ్దిదారుల అకౌంట్ లో జమ చేయడం జరిగిందన్నారు. ఫేస్ 2 లో మార్కవుట్ కానీ వాటిని వచ్చే నెల 5 వరకు పూర్తి చేయాలని తదనంతరం ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని ఆన్నారు. అర్బన్, రూరల్, మున్సిపల్ కు సంబంధించి ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకోలేని వారికి shg ద్వారా లోన్ ఇప్పించాలని ఆన్నారు. అలాగే ఇళ్ల నిర్మాణం కొరకు మేస్త్రీలను మండలానికి 10 మందిని గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలని ఆన్నారు.

1.ఆదిలాబాద్ , పిప్పలధారి
2) బజార్హత్నూర్, అంధ్గూడ
3) బేల, డోప్టాల
4)భీంపూర్, బెల్సరిరాంపూర్
5) బోథ్ కుచ్లాపూర్
6).గాధిగూడ. సాప్రి
7) గుడిహత్నూర్. వైజాపూర్
8). ఇచ్చోడ. నవేగావ్
9. )ఇంద్రవెల్లి. గట్టెపల్లి.
10) జైనథ్ పిప్పర్వాడ
11) మావల. వాఘపూర్
12) నార్నూర్. బాబార్ఝరి
13) నేరడిగొండ వాంకిడి
14) సిరికొండ. రిమ్మ
15) తలమడుగు లక్ష్మీపూర
16) తా%శీ%సి. హస్నాపూర్
17) ఉట్నూర్. మత్తడిగూడ

అంతకు ముందు రెవెన్యు, గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్ని జిల్లాల కలెక్టర్లతో భూ భారతి, హౌసింగ్ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి భూ భారతి చట్టం పై పూర్తి అవగాహన ప్రజల్లో కల్పించాలని అన్నారు.

ఈ గూగుల్ మీట్ లో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, rdo వినోద్ కుమార్, సీఈఓ జితేందర్, సంభందిత అధికారులు, ఎంపీడీవో, mpo, తదితరులు పాల్గొన్నారు జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

## సివిల్స్‌లో బోదంపల్లి వాసికి 949వ ర్యాంకు

కౌటాల, ఏప్రిల్ 22 :అమృత్ తెలంగాణ: యూపీఎస్సీ ఫలితాల్లో కౌటాల మండల వాసి ఆల్ ఇండియా 949వ ర్యాంకు సాధించి సత్తా చాటాడు. మండలంలోని బోదంపల్లికి చెందిన రాంటెంకి సోమయ్య-ప్రమీల రెండవ కుమారుడు సుధాకర్. వ్యవసాయదారులైన సోమయ్య- ప్రమీల దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కూతురు. రెండవ కుమారుడు సుధాకర్ ఇటీవల విడుదలైన గ్రూప్-4, 3, 2లలో ర్యాంకులు వచ్చినప్పటికీ వాటికి వెళ్లకుండా సివిల్స్ లక్ష్యంగా ప్రయత్నించాడు. సుధాకర్ 1, 2 తరగతులు గ్రామంలో చదివి ఆ తర్వాత 3 నుంచి 5వ తరగతి వరకు కాగజ్‌నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివాడు. ఆ తరువాత సిర్పూర్ రెసిడెన్సియల్‌లో సీటు సాధించి 6 నుంచి 10వ తరగతి వరకు అక్కడ పూర్తి చేశాడు. ఇంటర్మీడియెట్ హైదరాబాద్‌లోని గౌలిదొడ్డిలో, కరగ్‌పూర్‌లో ఐఐటీ పూర్తి చేశాడు.

## గులాబీ జెండాతోనే సంక్షేమం




రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 22.అమృత్ తెలంగాణ: సకల జనుల సంక్షేమాన్ని కాంక్షించేది గులాబీ జెండానేనని రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ఆనాటి జలదృశ్యం నుంచి నేటి ఎల్కతుర్తిలో రజతోత్సవం దాకా గులాబీ జెండా పోరుబాట పట్టిన విషయాన్ని గుర్తు చేశారు. మంగళవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ నెల 27న ఎల్కతుర్తిలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తున్నదని, స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధమవుతున్నారని చెప్పారు. పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బహిరంగ సభ దిగ్విజయం కావడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్రం తెస్తామని చెప్పి సాధించి చూపించిన మహానాయకుడు కేసీఆర్ అంటూ కొనియాడారు. తొమ్మిదేళ్ల పాలనలో దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలిపిన ఘనత ఆయనకే దక్కుతుందని ప్రశంసించారు. తెలంగాణ సాధన కోసం పోరాడింది గులాబీ జెండానేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 1969లో ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన పోరాటం సమయంలో దేశంలో ప్రధానిగా ఇందిరాగాంధీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి హయాం లో 360 మంది విద్యార్థులను కాల్చివేసి, ఇనుపబూట్లతో తొక్కి ఉద్యమాన్ని అణిచివేశారన్నారు. అయినప్పటికీ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష ప్రజల్లో చెదిరిపోలేదన్నారు. 2001లో వరంగల్ కోర్టులో తాను న్యాయవాదిగా పనిచేస్తున్న రోజుల్లో ఏ పత్రికలో చూసినా తెలంగాణ పోరాటం గురించే వార్తలు వస్తుండేవన్నారు. రైతుల ఆత్మహత్యలు, మావోయిస్టులంటూ యువకుల్ని కాల్చిచంపిన వార్తలతో అలజడి ఉండేదన్నారు. తెలంగాణలో రక్తపాతం చూసి ఎందుకు ఈగోస అంటూ తీవ్రంగా బాధపడ్డ కేసీఆర్ పట్టుబట్టి రాష్ట్ర సాధనకు నడుంకట్టారని గుర్తు చేశారు. రాష్ట్రానికి రావాల్సిన నీళ్లు, నిధులు, నియామకాల గురించి కేసీఆర్ నాయకత్వాన పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాతనే రాష్ట్రం ఏర్పాటైతేనే సమస్యలన్నీ పరిష్కారమవుతాయని భావించారన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా పార్లమెంట్‌లో బిల్లు పాసైతేనే రాష్ట్రాలు ఏర్పాటవుతాయనే విషయాన్ని గుర్తించి చాలా మంది మేధావులు, మిత్రులు, రాజకీయ నాయకులతో చర్చించి పార్టీని స్థాపించినట్లు పేర్కొన్నారు. 2001 ఏప్రిల్ 27న హైదరాబాద్‌లోని జలదృశ్యం లో జెండా ఎగురవేసి తెలంగాణ సాధన కోసం ఉద్యమించారని గుర్తు చేశారు. ఆనాడు తెలంగాణ ఉద్యమకారుల్లో అపనమ్మకాన్ని సృష్టించి దుష్ప్రచారం చేశారని, అవమానకర మాటలతో ఉద్యమాన్ని నీరుగార్చే కుట్రలు చేశారన్నారు.పార్టీ పెట్టక పోతే తెలంగాణ వచ్చేది కాదని చెప్పారు. ఎన్నో ఉద్యమాలు, అనేక మంది త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో సకల జనుల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ పాలించి, రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమాలతో ముందుకు నడిపించి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు తీసుకొచ్చారని చెప్పారు. గులాబీ జెండానే తమకు అండగా ఉంటుందన్న నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే ఆబాసు పాలైందని మండిపడ్డారు. ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పోయిందని, కాంగ్రెస్, బీజేపీలు అనేక సార్లు తమ పార్టీల పేర్లు మార్చుకున్నాయని పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు, జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, టెక్స్‌టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జిందం కళ, వేములవాడ బీఆర్ఎస్ నేత ఏనుగు మనోహర్‌రెడ్డి, నాయకులు బొల్లి రామ్మోహన్, కుంబాల మల్లారెడ్డి, పాల్గొన్నారు.

## తమన్నా తళుకు బెళుకులు.. చూస్తూ ఉండిపోవాల్సిందే..!



మిల్కీ బ్యూటీ తమన్నా బాలీవుడ్ మూవీ చంద్ స రోషన్ చెహ్రా సినిమాతో తెరంగేట్రం చేయగా శ్రీ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత రెండేళ్లు తమిళ సినిమాల్లో నటిస్తూ వచ్చిన అమ్మడు మళ్లీ హ్యాపీడేస్ తో తెలుగులో నటించింది. హ్యాపీడేస్ సూపర్ హిట్ అవడంతో తమన్నాకి టాలీవుడ్ లో సూపర్ క్రేజ్ ఏర్పడింది. ఇక అక్కడ నుంచి ముందు యువ హీరోలతో నటించి ఆ తర్వాత స్టార్ ఛాన్సులు అందుకుంది అమ్మడు. సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి దాదాపు 20 ఏళ్ల కావొస్తున్నా ఇప్పటికీ యువ హీరోయిన్స్ కి పోటీ ఇస్తూ వరుస సినిమాలు చేస్తుంది తమన్నా. కేవలం హీరోయిన్ గానే కాదు అమ్మడు స్పెషల్ సాంగ్స్ కి కేరాఫ్ అడ్రెస్ గా మారింది. హీరోయిన్స్ లో కొద్దోగొప్పో డ్యాన్స్ చేస్తూ అలరించే తమన్నాతో జోడీ కట్టేందుకు స్టార్స్ కూడా ఆసక్తి చూపించారు. స్టార్ హీరోలతోనే కాదు సీనియర్ స్టార్స్ తో కూడా తమన్నా జత కట్టింది. చిరంజీవి నాగార్జున వంటి స్టార్స్ తో కూడా తమన్నా నటించింది. ఇప్పటికీ ఓ పక్క సీనియర్ ఫస్ట్ బెస్ట్ ఆప్షన్ గా తమన్నా తన సత్తా చాటుతుంది. మరోపక్క యువ హీరోలతో కూడా కలిసి చేసేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తుంది. తెలుగుతో పాటుగా తమిళ హిందీ పరిశ్రమల్లో కూడా తమన్నా సూపర్ క్రేజ్ తెచ్చుకుంది.

## అతని ప్రవర్తనతో చాలా భయపడ్డా!



ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. సౌత్ లో కనిపించాలంటే హీరోయిన్ మరీ సన్నగా ఉండకూడదని, అలా ఉంటే తప్పని శరీరాకృతి విషయంలో తాను ఎన్నో ఛాలెంజెస్ ఎదుర్కొన్నట్టు మాళవికా తెలిపింది. ఒకప్పుడు తనపై ఎన్నో విమర్శలు వచ్చాయని మాళవిక వెల్లడించింది. గతంలో తనపై వచ్చిన విమర్శలు తనను ఎంతగానో బాధించాయని చెప్తూ తనకు ఎదురైన ఓ చేదు అనుభవాన్ని మాళవిక బయటపెట్టింది. ఒకరోజు రాత్రి తాను ఫ్రెండ్స్ తో కలిసి ముంబైలోని లోకల్ ట్రైన్ లో జర్నీ చేశానని, ఆ జర్నీ టైమ్ లో తనని ఒకతని ప్రవర్తన చాలా భయపెట్టిందని మాళవికా మోహనన్ తెలిపింది. మరో సినిమాను ఓకే చేసిన ప్రభాస్ జర్నీ చేస్తున్న టైమ్ లో ఆ కంపార్ట్‌మెంట్‌లో తను, తన స్నేహితులు తప్ప ఎవరూ లేరని, ఆ టైమ్ లో ఒకతను తమ కంపార్ట్‌మెంట్ లోకి వచ్చేందుకు ట్రై చేశాడని, అక్కడున్న గ్లాస్ డోర్ నుంచి తొంగిచూస్తూ ముద్దిస్తావా అని సైగలు చేశాడని, అతని ప్రవర్తన తనను, తన ఫ్రెండ్స్ ను భయపడేలా చేసిందని, ఆ టైమ్ లో అసలేం చేయాలో అర్థం కాలేదని మాళవిక వెల్లడించింది. అలా భయపడుతూ ఉండగా ట్రైన్ మరో స్టేషన్ కు వచ్చిందని, అక్కడ తమ కంపార్ట్‌మెంట్ లోకి మరికొంత మంది వచ్చాక తమ భయం మొత్తం పోయిందని మాళవిక తెలిపింది. ఇక హీరోయిన్ లుక్స్ విషయంలో కూడా మాళవిక మాట్లాడింది. కొంచెం బరువు పెరిగి నార్త్ లో సినిమా చేయాలనుకుంటే అక్కడ ఛాన్సులు రావని, నార్త్ సినిమా కోసం కొంచెం సన్నబడి తిరిగి సౌత్ కు వస్తే ఇక్కడ బొద్దుగా ఉంటేనే బావుంటావంటారని మాళవిక తనకు ఎదురైన అనుభవాలను చెప్పుకొచ్చింది. దీంతో ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తల్లో కన్ఫ్యూజ్ అయ్యానని, తర్వాత మెల్లిగా సిట్యుయేషన్స్ అర్థమయ్యాయని ఏదేమైనా ఫిట్‌గా, హెల్తీగా ఉండాలని డిసైడ్ అయినట్టు అమ్మడు తెలిపింది. తన కెరీర్ స్టార్టింగ్ లో సన్నగా ఉన్నానని ఎంతోమంది ట్రోల్ చేశారని, ఆ తర్వాత కొంచెం లావు అయ్యేసరిగా అప్పుడు కూడా తనను విమర్శించారని చెప్పిన మాళవిక దక్షిణాది హీరోయిన్లు ఎక్కువగా బొడ్డు మీదనే ఫోకస్ చేస్తారని, సోషల్ మీడియాలో కూడా బొడ్డు కనిపించేలా దిగిన ఫోటోలనే షేర్ చేస్తారని సంచలన వ్యాఖ్యలు చేసింది మాళవిక.

## హైబ్రిడ్ పిల్లతో అందుకే అందరికీ ఇబ్బంది!

సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. ఆమెతో కలిగిన అనుభవాన్ని చందు రివీల్ చేసాడు. ఆ సమయంలో కథ, పాత్రల విషయంలో సాయిపల్లవి రెయిజ్ చేసే డౌట్లు మామూలుగా ఉండవు..ఆమెతో ఎవరు సినిమా తీయాలన్నా? ఒప్పించాలన్నా వాళ్లకు చుక్కలు కనిపిస్తాయన్నారు. సాయి పల్లవిని ఒప్పించడం అంటే? ఏ డైరెక్టర్కి అయినా ఓ సవాల్ గానే ఉంటుందని తన అనుభవాన్ని చెప్పే ప్రయత్నం చేసారు. తాజాగా సాయి పల్లవి కథలను ఎలా ఎంచుకుంటుందో రివీల్ చేసింది ఎలాటి పాత్రలోనైనా దాని లోతెంత అని చూస్తా. ఆ పాత్రలో బరువైన భావోద్వేగం ఉందా? లేదా? అన్నది ఎక్కువగా చూస్తా. దాని మీద నాలో నేనే విశ్లేషణ చేసుకుంటా. నటిస్తే ఎలా ఉంటుంది అన్నది మాత్రం సీరియస్ గా ఆలోచన చేస్తా. అన్నది తర్వాత సంగతి ఆ పాత్ర ద్వారా ప్రేక్షకుల్లో ఎంత వరకూ గుర్తింపు వస్తుందన్నది చూసుకుంటా. ఎందుకంటే ప్రేక్షకులకు నిజాయితీగల కథలు మాత్రమే చెప్పాలి. ఏ పాత్ర పోషించినా అందులో భావోద్వేగానికి ప్రేకేక్షకులు కనెక్ట్ అవ్వాలి. అలా కనెక్ట్ కాలేనప్పుడు ఎంత గొప్ప పాత్ర పోషించినా అది వృధ్దా ప్రయత్నమే అవుతుంది. అవార్డుల కన్నా ప్రేక్షకుల ప్రేమను గెలుచు కోవడం అన్నది గొప్ప విషయం. కానీ.. అవార్డుల గురించి ఎప్పుడు ఆలోచించను. ప్రేక్షకుల మెప్పు తర్వాత అవార్డులు వస్తే దాన్ని బోనస్ గా మాత్రమే భావిస్తాను. అలా అవార్డులకు రెండో ప్రాధాన్యత ఇస్తానని తెలిపింది. సాయిపల్లవి అందుకే తక్కువ సినిమాలు చేయగల్గింది. నటిగా తనకంటూ కొన్ని పరిమితులు విధించుకుని కొనసాగుతుంది. ప్రకటనల్లో కనిపించదు...గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుంది. కోట్లు ఇస్తామన్నా నో ఛాన్స్ అంటూ రిజెక్ట్ చేస్తుంది




## ది పర్ఫెక్ట్ బోల్డ్ బ్యూటీ..!



శ్రీదేవి కూతురు జాన్వి కపూర్ బోల్డ్ ఇమేజ్ సంపాదించేందుకు బాగానే కష్టపడుతుంది. సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా సరే రెగ్యులర్ గా తన లేటెస్ట్ ఫోటో షూట్స్ తో తన మీద ఫోక మిస్ అవకుండా చేస్తుంది. అందుకే రోజు ఒక కొత్త అవతారంలో కనిపిస్తుంది. గ్లామర్ షోలో తనకంటూ ఒక ప్రత్యేక ఉందంటూ ఆమె చేస్తున్న స్కిన్ షో చూస్తేనే అర్థమవుతుంది. మడి కట్టుక్ కూర్చుంటే అవకాశాలు కష్టమే అందుకే గ్లామర్ గేట్లు పూర్తిగా ఎత్తేసి తన అందాలతో అలరించేస్తుంది

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com